మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :156 ఎడిటర్: గొడిశాల సోమయ్య శనివారం 02-11-2024 పేజీలు :4 వెల : 2రూ

## మూసీ పునరుజ్జీవం ప్రాజెక్ట్‌పై సీఎం ఫోకస్.



**నమస్తే హైదరాబాద్ :** ఓల్డ్ సిటీని ఇస్తాంబుల్ చేస్తామని, హుస్సేన్ సాగర్‌ను శుద్ధి చేస్తామని, లండన్‌లోని థేమ్స్‌ను పోలి ఉండేలా మూసీ నదిని పునరుద్ధరిస్తామని రాజకీయ నాయకులు చాలా కాలంగా వాగ్దానం చేస్తూనే ఉన్నారు..మనం వింటూనే ఉన్నాం. కానీ ఇప్పుడు మూసీపై ప్రకటనలే కాదు.. పునరుజ్జీవం దిశగా కాంగ్రెస్ సర్కార్ వేగంగా అడుగులు వేస్తోంది. ఒకటిన్నర లక్షల కోట్లతో అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆల్రెడీ ప్రకటించారు. అందుకు తగ్గట్లుగానే అడుగులు వేస్తున్నారు.తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మొట్టమొదట మూసీ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సారించింది. సీఎం రేవంత్ రెడ్డి వరుసగా అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ, మూసీ నది పునరుద్ధరణ కోసం ప్రణాళికలు ఫైనల్ చేసే పనిలో ఉన్నారు. 15 రోజుల్లో గోదావరి నీటిని గండిపేటకి తరలించేందుకు టెండర్ల ప్రక్రియను పూర్తి చేయాలని బావిస్తోంది రాష్ట్ర సర్కార్.

మూసీ ప్రాజెక్టు తొలి దశలో గండిపేట నుండి బాపూఘాట్ వరకు పనులు పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. బాపూఘాట్ ప్రాంగణంలో ప్రపంచంలోనే అతి పెద్ద గాంధీ విగ్రహాన్ని ప్రతిష్టించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ విగ్రహం ప్రాంతంలో సాంస్కృతిక చైతన్యానికి ప్రతీకగా నిలుస్తోంది. అంతేకాక, ఈ ప్రాంతం అభివృద్ధి చెందేలా, సుందరీకరణ పనులు చేపట్టడం ద్వారా హైదరాబాద్‌ను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మూసీ నదిలో ప్రవేశించే నీటిని శుద్ధి చేయడం ద్వారా నది ప్రక్షాళన చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రక్రియలో ఎస్టీపీలను రూ. 7 వేల కోట్లతో ఏర్పాటు చేయనున్నారు. శుద్ధి చేసిన నీరు మూసీలో కలుస్తుండటంతో, ఈ నది కాలుష్యం తగ్గనుంది. దీని కోసం ఈ వారం లో టెండర్లను పిలవనుంది ప్రభుత్వం. ఇందుకు మల్లన్న సాగర్ నుండి ఉస్మాన్ సాగర్‌కు నీటిని తరలించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

సీఎం రేవంత్ రెడ్డి ప్రాజెక్టు తొలి దశ పనులపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టారు. ముఖ్యంగా మూసీ పరిసర ప్రాంతాల శుభ్రత, సుందరీకరణ పనులు వేగంగా జరిగేందుకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రాజెక్టు ప్రారంభమవడం ద్వారా మూసీ నది పునరుద్ధరణకు కొత్త వెలుగులు తేవడమే కాకుండా, నగరంలోని ప్రజలకు పరిశుభ్ర నీటి వనరులు అందించడం కూడా సాధ్యమవుతుందని రేవంత్ రెడ్డి సర్కార్ భావిస్తోంది.

## చాలా పకడ్బందీగా కులగణన



**నమస్తే హైదరాబాద్ :** కరీంనగర్, నవంబర్ 01: రాష్ట్రంలో కులగణనను చాలా పకడ్బందీగా నిర్వహిస్తామని తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ స్పష్టం చేశారు. ఈ కులగణన సందర్భంగా తప్పుడు సమాచారం ఇచ్చినా.. తప్పుడు సమాచారం నమోదు చేసినా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. శుక్రవారం కరీంనగర్‌లో నిరంజన్ మాట్లాడుతూ.. కులగణన ద్వారా అన్ని కులాల సామాజిక ఆర్థిక పరిస్థితిని తెలుసుకుంటామన్నారు.కులగణన ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడూ జరిగేది కాదని ఆయన పేర్కొన్నారు. బీసీ కమిషన్ ముందు స్పష్టమైన వివరాలు ఇవ్వాలని ప్రజలుకు ఈ సందర్భంగా ఆయన సూచించారు. అయితే సరైన నివేదిక ఇవ్వకపోతే ఆ కులమే తీవ్రంగా నష్ట పోతుందని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన సూచించారు. అలాగే కులగణన నేపథ్యంలో బీసీ కమిషన్‌కు ఆటంకాలు కలిగించ వద్దని ప్రజలకు తెలిపారు. ఈ అంశంపై కొందరు భవిష్యత్‌లో కోర్టుకు కూడా వెళ్లే అవకాశముందని ఆయన అభిప్రాయపడ్డారు. అందుకే ఎక్కడ తప్పు జరగకుండా.. ఎవరి ఒత్తిళ్లకు లొంగకుండా జాగ్రత్త పడుతున్నామన్నారు. అయితే బీసీ కమిషన్ ఏ ఒక్క పార్టీకి చెందినది కాదని ఆయన కుండ బద్దలు కొట్టారు.

## కాంగ్రెస్ పార్టీపై ప్రధాని మోదీ ఫైర్..



**నమస్తే హైదరాబాద్ :** మహారాష్ట్ర, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కాంగ్రెస్ పార్టీ టార్గెట్ గా పలు విమర్శలు సంధించారు. కాంగ్రెస్ పార్టీ బూటకపు వాగ్దానాల పట్ల అప్రమత్తంగా ఉండాలంటూ పిలుపునిచ్చారు. ఈ మేరకు ప్రధాని మోదీ ఎక్స్ ప్లాట్ ఫాం వేదికగా ప్రత్యర్థులపై ఘాటు విమర్శలు చేశారు. "కాంగ్రెస్ కు ఓటేస్తే అది పాలన ఉండదు, ఆర్థిక వ్యవస్థ బలహీన పడుతుంది, దోపిడి పెరుగుతుంది. ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. హర్యానా ప్రజలు వారి అబద్ధాలను ఎలా తిప్పికొట్టారో.. స్థిరమైన అభివృద్ధికి నిరంతరం శ్రమించే ప్రభుత్వానికి ఎలా పట్టగట్టారో దేశమంతటికీ తెలుసు. భారతదేశ ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారు..కర్ణాటకలో, కాంగ్రెస్ పార్టీ అంతర్గత రాజకీయాలలో బిజీగా ఉంది.. అభివృద్ధిని అందించడానికి కూడా ఇబ్బంది పడుతోంది.. అంతే కాదు, ఇప్పటికే ఉన్న పథకాలను కూడా వెనక్కి తీసుకోబోతున్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించడం లేదు. తెలంగాణలో కాంగ్రెస్ హామీ ఇచ్చిన రుణమాఫీ కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. గతంలో, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లలో వారు ఐదేళ్లపాటు ఎప్పుడూ చూడని కొన్ని పథకాలపై వాగ్దానం చేశారు. కాంగ్రెస్ ఎలా పని చేస్తుందో చెప్పడానికి అనేక ఉదాహరణలు ఉన్నాయి".. అంటూ ప్రధాని మోదీ పేర్కొన్నారు.నేడు కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్న ఏ రాష్ట్రంలో చూసినా ఆర్థిక పరిస్థితి రోజు రోజుకీ అధ్వాన్నంగా మారుతోంది. ఇచ్చిన హామీలు నెరవేరడం లేదు. ఇది నిజంగా నమ్మి ఓటేసిన ప్రజల్ని మోసం చెయ్యడమే. ఇలాంటి రాజకీయాల వల్ల పేదలు, యువకులు, మహిళలు, రైతులు బాధితులవుతున్నారు. అమలు చెయ్యలేని హామీలు ఇవ్వడం సులభమే కానీ, వాటిని అమలు చెయ్యడం కష్టమన్న విషయాన్ని కాంగ్రెస్ పార్టీ కూడా గుర్తిస్తోంది. ఎన్నికల ముందు ఎన్నెన్నో చెబుతారు. వాటిని అమలు చెయ్యడం ఎప్పటికీ సాధ్యం కాదని వారికి కూడా తెలుసు" అంటూ కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా చేసుకొని విమర్శలు కురిపించారు.

## తెలంగాణకు కొత్త సీఎం



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, నవంబర్ 01: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆ పార్టీ నేతలపై బీజేఎల్పీ నాయకుడు యేలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడిన ఆయన.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డికి అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదన్నారు. 2025 జూన్ నుంచి డిసెంబర్‌లోగా తెలంగాణకు కొత్త ముఖ్యమంత్రి రాబోతున్నారని జోస్యం చెప్పారు యేలేటీ. కేరళలో ప్రియాంక గాంధీ నామినేషన్ వేసేటప్పుడు వెళ్లినా.. రేవంత్‌ను రాహుల్ గాంధీ కలవలేదన్నారు. ఢిల్లీలో మూడుసార్లు రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడంతో.. ఖాళీగా తిరిగి వచ్చారన్నారు. దీనికి సంబంధించి పక్కా ఆధారాలు తన వద్ద ఉన్నాయని మహేశ్వర్ రెడ్డి చెప్పుకొచ్చారు.మూసీ అంశాన్ని ఒరిజినల్ కాంగ్రెస్ మంత్రులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని బీజేఎల్పీ నేత వ్యాఖ్యానించారు. ఇదే విషయాన్ని సదరు నేతలు ఎప్పటికప్పుడు అధిష్టానానికి చెప్తున్నారని పేర్కొన్నారు. నేరుగా కొంత మంది, మెయిళ్ల ద్వారా కొంతమంది, ఇతర మార్గాల ద్వారా మరికొంత మంది చేరవేస్తున్నట్లు మహేశ్వర్ రెడ్డి తెలిపారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక

2లో

## బీఆర్ఎస్ హయాంలో విద్య వ్యవస్థ నాశనమైంది.



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: బీఆర్ఎస్ హయాంలో విద్య వ్యవస్థ నాశనమైందని పంచాయతీరాజ్ గిరిజన అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క విమర్శలు చేశారు. విద్యా శాఖకు కేసీఆర్ ప్రభుత్వం చేసింది శూన్యమని విమర్శించారు. విద్యార్థుల బాధలు తెలిసిన రేవంత్ రెడ్డి సీఎంగా ఉన్నారని తెలిపారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉండాలనే లక్ష్యంతో రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని ఉద్ఘాటించారు.అందుకే ఎన్నడు లేని విధంగా హాస్టల్, గురుకుల విద్యార్థులకు డైట్ కాస్మోటిక్ 40శాతం పెంచారని గుర్తుచేశారు. ఇవాళ(శుక్రవారం) తెలంగాణ సచివాలయంలో మంత్రి సీతక్క మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... చరిత్రలో ఎన్నడూ లేని విధంగా విద్యార్థులకు 40శాతం చార్జీలను పెంచిన సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. డైట్ చార్జీలు ఏడేళ్లుగా, కాస్మోటిక్ చార్జీలు గత 16 సంవత్సరాలుగా పెరగలేదని అన్నారు. ఏడు సంవత్సరాల క్రితం డైట్ చార్జీలు కొంచెం పెంచి.. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రచారం చేసుకుందని మంత్రి సీతక్క మండిపడ్డారు. ఏడేళ్లుగా ధరలు విపరీతంగా పెరిగాయని.. అందుకు అనుగుణంగా డైట్, కాస్మోటిక్ ఛార్జీలు ఎందుకు పెంచలేదని ప్రశ్నించారు. డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచకపోవడంతో పిల్లలు అర్థాకలితో ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్లు కేసీఆర్ అధికారంలో ఉండి టాయిలెట్స్ కట్టలేదని..తాగునీరు, మౌలిక వసతులు కల్పించలేదని ధ్వజమెత్తారు. ఈ సమస్యలను గుర్తించిన సీఎం రేవంత్ రెడ్డి పాఠశాలల్లో మౌలిక సదుపాయల కల్పన కోసం ప్రత్యేక దృష్టి పెట్టారని మంత్రి సీతక్క అన్నారు. డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచడంతో 7.65 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి జరగనుందని వివరించారు.పిల్లలకు కడుపునిండా భోజనం పెట్టాలని పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచిన సీఎం రేవంత్‌రెడ్డికు ధన్యవాదాలు తెలిపారు. ఇక హాస్టల్ విద్యార్థులు అర్థాకలితో అవస్థలు పడాల్సిన అవసరం లేదని చెప్పారు. పెంచిన చార్జీలతో విద్యార్థులకు పోషకాహారం అందించాల్సిన బాధ్యత టీచర్లది, హాస్టల్ సిబ్బందిది అని తెలిపారు. హాస్టల్ విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లిస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు.

## కేటీఆర్ పాదయాత్రపై బండి సంజయ్ రియాక్షన్



**నమస్తే హైదరాబాద్ :** కరీంనగర్, నవంబర్ 1: పార్టీ కార్యకర్తల ఆకాంక్షల మేరకు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

2లో

# తెలంగాణకు కొత్త సీఎం

భారీగా వసూళ్లకు పాల్పడుతున్నారని మంత్రులు, అధిష్టానం నమ్ముతుందని.. ఇది సాధారణ ప్రజల్లోకి సైతం చేరిందన్నారు. సెలక్షన్, కలక్షన్, కరప్షన్ అనేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విధానమని కాంగ్రెస్ హైకమాండ్‌కు ఆధారాలతో సహా వెళ్లినట్లు తమకు పక్కా సమాచారం ఉందన్నారు మహేశ్వర్ రెడ్డి. మూసీ, హైడ్రా మీద కాంగ్రెస్ అధిష్టానానికి అనేక అనుమానాలు ఉన్నాయని మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి.. వైఎస్ఆర్ కంటే ప్రమాదకరం అనే భావనలో కాంగ్రెస్ హైకమాండ్ ఉందన్నారు. రేవంత్ రెడ్డి సెల్ఫ్ ఎజెండా మీద మాజీ కేంద్ర మంత్రి పల్లం రాజు పూర్తి నివేదికను సోనియా గాంధీకి అందజేశారన్నారు. లక్షా యాభై వేల కోట్లతో మూసీ ప్రాజెక్టు అంశాన్ని పార్టీ అధిష్టానం వద్ద రేవంత్ రెడ్డి దాచిపెట్టారన్నారు. అనేక సందర్భాల్లో సీఎం, డిప్యూటీ సీఎం పరస్పర విరుద్ధమైన ప్రకటనలు ఇచ్చారని బీజేఎల్పీ నేత గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మూసీకి లక్షా యాభై వేల కోట్లు అని చెప్తే.. భట్టి విక్రమార్క దాన్ని ఖండించారని గుర్తు చేశారు. మూసీ, హైడ్రాల అంశంలో భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డిల వ్యాఖ్యలు ఒకలా ఉంటే.. సీఎం రేవంత్ మాత్రం మరోలా మాట్లాడుతున్నారని విమర్శించారు.

# కేటీఆర్ పాదయాత్రపై బండి సంజయ్ రియాక్షన్

ప్రకటించారు. అయితే కేటీఆర్ పాదయాత్ర వార్తలపై కేంద్రమంత్రి బండి సంజయ్ స్పందిస్తూ ఆయనపై విమర్శలు గుప్పించారు. పనిలో పనిగా కాంగ్రెస్ ప్రభుత్వంపైనా మండిపడ్డారు బండి సంజయ్. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. పాదయాత్ర చేస్తా అనడానికి సిగ్గు ఉండాలన్నారు. ఏం ఉద్ధరించారని పాదయాత్ర చేస్తా అంటున్నవ్ కేటీఆర్ అని ప్రశ్నించారు. “మేం పాదయాత్ర చేస్తే దాడులు చేశారు. ముందు కేసీఆర్‌ను ఫామ్ హౌస్ నుంచి బయటకు రమ్మను. తాగి, తింటూ కేసీఆర్ ఎంజాయ్ చేస్తున్నాడు. నాయకుడు లేని నావ బీఆర్ఎస్. కేటీఆర్‌ను జనం ఛీధరించుకుంటున్నారు” అంటూ వ్యాఖ్యలు చేశారు. ఆరు గ్యారంటీలను అమలు చేశామని పాదయాత్ర చేసే దమ్ము కాంగ్రెస్కు ఉందా అని ప్రశ్నించారు. రైతు భరోసా ఉందో లేదో తెల్వదని. బోనస్ ఇస్తారో లేదో చెప్పరని మండిపడ్డారు. 29 జీవోను రద్దు చేయకపోతే ఊరుకోమని హెచ్చరించారు. ఏడాది పాలనలో ఒక్క హామీ అమలు కాలేదన్నారు. కర్ణాటకలో ఉచిత బస్సు పథకం రద్దు చేస్తున్నారన్నారు. దీపావళికి ఏవో బాంబులన్నారని.. ఇప్పుడు సైలెంట్ అయ్యారన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటే.. స్కాములన్నీ ఏమయ్యాయో చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.కాగా.. తెలంగాణ వ్యాప్తంగా పాదయాత్ర చేయాలని మాజీ మంత్రి కేటీఆర్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. పార్టీ కార్యకర్తల ఆకాంక్షల మేరకు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని ఆయన చెబుతున్నారు. ఈ విషయాన్ని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ప్రజలతో కేటీఆర్ స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ప్రజలతో సంభాషించారు కేటీఆర్. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణకు శాపంగా మారిందని విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీ పాలన ఫ్రమ్ ఢిల్లీ, టూ ఢిల్లీ, ఫర్ ఢిల్లీ అన్నట్లుగా తయారైందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనలో జరిగిన పతనం నుంచి తెలంగాణ కోలుకోవడం అసాధ్యమని చెప్పుకొచ్చారు. ప్రజల పక్షాన కోట్లాడడమే ప్రస్తుత తన ముందున్న బాధ్యత అని తెలిపారు. బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావాడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తలు అంతా కోరుతున్నందున కచ్చితంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తృత స్థాయి పాదయాత్రను నిర్వహిస్తానని ప్రకటించారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారని.. పార్టీకి మార్గదర్శనం చేస్తున్నారని తెలిపారు. పార్టీ నేతలపై వేధింపులు, అక్రమ కేసులు పెడుతున్న పోలీసులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్లు అద్భుతంగా పనిచేస్తున్నారని కేటీఆర్ కొనియాడారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన జగదీశ్వర్ రెడ్డి



నాగారం, నమస్తే హైదరాబాద్ :(నవంబర్ 1) నాగారం మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన మరిపల్లి రాములు, ఒద్దిగళ్ల మహేష్ కుటుంబాలను శుక్రవారం మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి సందర్శించి మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఆయన వెంట దోమల బాలమల్లు కూరం వెంకన్న చిప్పలపల్లి సోమయ్య దేవరకొండ మురళి చిప్పలపల్లి బాలస్వామి చిప్పలపల్లి రాములు పేరాల యాదగిరి కుంటపెల్లి సుధాకర్ యాల వెంకన్న సైదులు మల్లేష్ తదితరులు ఉన్నారు.

# మాజీ మంత్రి ఎర్రబెల్లికి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన బబ్బురి శ్రీకాంత్

దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలం పెద్దమడూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బబ్బురి శ్రీకాంత్ గౌడ్ దీపావళి పండగ సందర్భంగా. జూబ్లీహిల్స్ లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి స్వీట్ అందించి శుభాకాంక్షలు తెలియజేసిన బబ్బురి శ్రీకాంత్ గౌడ్ .



# మానవత్వం చాటుకున్న చిన్ననాటి మిత్రులు

కాజిపేట్ నవంబర్ 1 నమస్తే హైదరాబాద్ కాజిపేట్ మండలం మడికొండ గ్రామం పల్లపు మల్లికార్జున్, వార్ల క్లాస్మేట్స్ తన చిన్ననాటి స్నేహితురాలు చిన్నప్పటినుంచి ఒకటో తరగతి నుండి పదో తరగతి వరకు కలిసిమెలిసి చదువుకున్న చిన్ననాటి స్నేహితురాలు తమ కొడుకు ఆరోగ్య పరిస్థితి బాగోలేదని ఇబ్బందుల్లో ఉందని తెలిసి వెంటనే వరంగల్ నుండి చిత్తూరుకు వెళ్లి తన స్నేహితురాలు స్రవంతికి ఆర్థిక సహాయం 25000 రూపాయలు అందించి తన కొడుకు పరిస్థితి బాగు పరిస్థితి తెలుసుకొని మేమున్నామంటూ 2003,04 గర్ల్స్ అండ్ బాయ్స్ భరోసా ఇచ్చినారు. పల్లపు



మల్లికార్జున్ టెన్త్ క్లాస్ మెంట్స్ ఉన్నారు

# పీఏసీ చైర్మన్ గాంధీకి దీపావళి శుభాకాంక్షలు



దీపావళి పండుగను పురస్కరంచుకొని శుక్రవారం పీఏసీ అరికపూడి గాంధీని వివేకానంద నగర్ లోని ఆయన నివాసంలో మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్, మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ గౌడ్, రఘునాథ్ రెడ్డి, మల్లేష్ గుప్తా, గురు చరణ్ దూభే, నర్సింహ రెడ్డి, నరేందర్ బల్లా మారబోయిన రాజు యాదవ్, చింతకింది రవీందర్ గౌడ్, చాంద్ పాషా,భరత్ రెడ్డి, తిరుపతి ,రజినీకాంత్, ప్రసాద్, మల్లేష్ యాదవ్, రాజు యాదవ్, కాశినాథ్ యాదవ్, మల్లేష్ గౌడ్, చింతల రాజు, శశాంక్, పవన్ లు కలిసి ఎమ్మెల్యే గాంధీకి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ

నమస్తే హైద్రాబాద్ (శేరిలింగంపల్లి న్యూస్ ) ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నదని పీఏసీ చైర్మన్ ,శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ పేర్కొన్నారు.శుక్రవారం వివేకానంద నగర్ లో ఆయన నివాసంలో బాధితుడికి సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు.మియాపూర్ డివిజన్ కి చెందిన నాగమ్మ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతుంది కాగా అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎంఆర్ఎఫ్,ఎల్ఓసిదరఖాస్తు చేసుకొగా మంజూరైన 1,50,000 /- లక్ష యాభై వేల రూపాయల చెక్కును పీఏసీ చైర్మన్ అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం పథకాలను అమలు చేస్తున్నదని తెలిపారు. సీఎంఆర్ఎఫ్ పథకం పేదలందరికీ వరంలా మారిందని, ఈ పథకం ఎంతో



మంది పేదల జీవితాల్లో వెలుగులు నింపిదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, కాశినాథ్ యాదవ్, సైదేశ్వర్ రావు, రాజేష్ ,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తల మహా సమ్మేళనంను విజయవంతం చేయాలి - పేరాల శ్రీనివాస్ మహారాజ్



నాగారం, నమస్తే హైదరాబాద్ :(నవంబర్ 1)నవంబర్ మూడో తేదీన హైదరాబాద్ ఆదిభట్లలో జరిగే ధర్మసమాజ్ పార్టీ కార్యకర్తల మహాసమ్మేళనం (మొదటి ప్లీనరీ) మహాసభను విజయవంతం చేయాలని డీఎస్పీ పార్టీ జిల్లా ప్రచార కమిటీ సభ్యులు పేరాల శ్రీనివాస్ మహారాజ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో ధర్మ సమాజ్ పార్టీ మొదటి ప్లేనరి సభ కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ అధిక సంఖ్యలో డీఎస్పీ పార్టీ ప్లీనరీలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమ%శీ%లో మండల నాయకులు పేరాల పెద్ద శ్రీనివాస్, పేరాల వీరేష్, పేరాల అర్జున్, ఇరుగు వెంకటేష్, ఇరుగు దానయ్య తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి శుభాకాంక్షలు తెలిపిన శ్రీ సాయి నగర్ కాలనీవాసులు

మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): దీపావళి పండుగ శుభ సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ సాయి నగర్ కాలనీ వాసులు 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి షాలువాతో సన్మానించి, మిఠాయి తినిపించి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రవీంద్ర చారి జనరల్ సెక్రెటరీ హరిందర్ యాదవ్, ప్రభాకర్ చారి,నరేందర్, ఇబ్రహీం,యాదగిరి, నరేందర్ రెడ్డి,యాదగిరి రాజు, సంతోష్ రెడ్డి,రంజిత్,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు



# చెవిటి వెంకన్నను సన్మానించిన ఆలకుంట్ల బాలకృష్ణ



నాగారం, నమస్తే హైదరాబాద్ :(నవంబర్ 1) రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులుగా ఎన్నికై పదవి బాధ్యతలు స్వీకరించిన కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్నను శుక్రవారం ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి జిల్లా నాయకులు గొలుసుల మహేష్,వల్ల పరమేష్,కొడదల రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల ఎక్సైజ్ ఆఫీక్‌కు రాజ్ పాకాల- ఫాం హౌస్ కేసులో విచారణకు హాజరు



**నమస్తే హైదరాబాద్ :** శంకర్‌పల్లి మండల పరిధి జన్వాడ ఫాంహౌస్ కేసులో విచారణ నిమిత్తం రాజ్ పాకాల చేవెళ్ల ఎక్సైజ్ కార్యాలయానికి శుక్రవారం హాజరయ్యారు. తనకు సంబంధించిన న్యాయవాదితో కలిసి పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. రాజ్ పాకాల విచారణకు సహకరించారని, ముందు చేపట్టబోయే ప్రొసీజర్స్?? ఫాలో అవుతున్నామని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ దశరథ్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ జీవన్ కుమార్, చేవెళ్ల ఎక్సైజ్ సీఐ శ్రీలత తెలిపారు

# రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింట కుటుంబ సర్వే



**నమస్తే హైదరాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్ తెలిపారుశుక్రవారం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను వికారాబాద్ మండలం మదనపల్లిలో అదనపు కలెక్టర్ సుధీర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎన్యుమరేటర్లను ఉద్దేశించి అదనపు కలెక్టర్ సుధీర్ మాట్లాడుతూ.. గ్రామాల్లో సర్వే నిమిత్తం వెళ్లినప్పుడు ఇంటి యజమానిని పూర్తి వివరాలను అడిగి తెలుసుకోవాలన్నారు. యజమాని ఇచ్చిన వివరాలను మాత్రమే ప్రొఫార్మాలో పొందుపరచాలని ఆయన సూచించారు. ఎలాంటి తప్పులు లేకుండా ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకొని ఇచ్చిన ఫారాల్లో సమాచారాన్ని క్రోడీకరించాలని ఆయన సూచించారు. అదనపు కలెక్టర్ తో పాటు ఎంపీడీవో వినయ్ కుమార్, సర్వే అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# సాధన హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం.



**నమస్తే హైదరాబాద్ :** వికారాబాద్ జిల్లా పరిగి మండల పరిధిలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో శుక్రవారం సాధన మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మేఘ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం లో భాగంగా గ్రామ ప్రజలకు, ఉచిత%శీ%గా బీపీ, షుగర్, రక్త పరీక్షలతో పాటు ఉచిత మందులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా హాస్పిటల్ ఎండి రామస్వామి మాట్లాడుతూ పరిగి మండల కేంద్రంలోని సాధన మల్టీస్పెషల్టి ఆసుపత్రి 24 గంటలు అందుబాటులో ఉంటదన్నారు. ఇకనుంచి హైదరాబాద్ కు వెళ్లి వైద్యం చేపించుకోవాల్సిన అవసరం లేదు అన్నారు. పేద ప్రజలకు ఇలాంటి ఉచిత కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకారం అన్నారు, ఈ కార్యక్రమం లో డాక్టర్ అన్వార్,గ్రామ మాజీ సర్పంచ్ బాలయ్య, సత్యయ్య, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే గోపి నాయక్ లారీ కాలిపోయింది

## -మాజీ జెడ్పీటిసి దశరథ్ నాయక్

**నమస్తే హైదరాబాద్ :** ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే సామాన్యుడి సంపదకు గండి పడుతుందని కడ్తాల్ మాజీ జెడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. బిజెపి సీనియర్ నాయకులు మేడిగడ్డ మాజీ సర్పంచి గోపి నాయక్ లారీ ఈరోజు జొన్నచొప్ప నింపుకొని మేడిగడ్డ గ్రామంలో నుండి వస్తున్న సమీపంలో ప్రమాదవశత్తు విద్యుత్ తీగలకు తగిలి లారీలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో అప్రమత్తమైన డ్రైవర్ లారీని వెంటనే ఊరు బయటకు దాటించి రోడ్డుపై ఆపేశాడు. అనంతరం ఫైర్ ఇంజన్ కి సమాచారం అందించాడు. మూడు గంటలు గడిచిన సకాలంలో ఫైర్ ఇంజన్ రాకపోవడం తో చొప్పలారీ అక్కడికక్కడే కాళీ బూడిదైపోయింది. సమాచారం అందుకున్న కడ్తాల్ మాజీ జెడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్ వెంటనే మేడిగడ్డ చేరుకొని గోపి నాయక్ ను పరామర్శించారు. అనంతరం ప్రమాదాన్ని గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. సకాలంలో ఫైర్ ఇంజన్ వచ్చి ఉంటే ఇంత ప్రమాదం జరిగిఉ



ండేది కాదని లారీ ఓనర్ గోపి నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఫైర్ ఇంజన్ కి సమాచారం అందించి మూడు గంటలు గడిచిపోయిన ఫైర్ ఇంజన్ రాకపోవడం బాధాకరమని దశరథ్ నాయక్ అన్నారు. ఫైర్ స్టేషన్ ఆమనగల్ లో ఉంటే క్షణాల్లో ఫైర్ ఇంజన్ వచ్చి మంటలు ఆర్పిఉండేదని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే గోపి నాయక్ లారీ కాలిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ ఏఎంసీ మాజీ డైరెక్టర్ లాయక్ అలీ గణేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు


# టీటీడీ చైర్మన్ గా బీఆర్ నాయుడు.....

## శుభాకాంక్షలు తెలిపిన పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ



**నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ :** తిరుమల తి రుపతి దేవస్థానం (టీటీడీ) పాలక మండలి నూతన ఛైర్మన్‌గా టీవీ 5 అధినేత బీఆర్ నాయుడు నియమితులయ్యారు. ఈ శుభసందర్భంగా ఆయన కార్యాలయంలో శుక్రవారం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావులు బీఆర్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి శాలవతో సత్కరించి,పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు..



**బోడుప్పల్ (నమస్తే హైదరాబాద్) :** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఒకటవ డివిజన్ లో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి,మేడ్చల్ జిల్లా ఇంఛార్జి దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు,తెలంగాణ శాసనమండలి చీఫ్ విప్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొని నూతన రోడ్డు శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో ,టీపీసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి గారు ,సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి గారు,బోడుప్పల్ మున్సిపల్ కోర్పోరెషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ,డిప్యూటి మేయర్ కొత్త ప్రవంతి కిషోర్ గౌడ్ , కార్పొరేటర్లు ,కో ఆప్షన్ సభ్యులు ,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు , కాలనీ ప్రజలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమం విజయవంతం చేసినందుకు కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్ ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# హైదరాబాద్ లో భారీగా డ్రగ్స్ పట్టివేత..





దీపావళి పండుగ రోజు ఒక ఇంట్లో విషాదం చోటుచేసుకుంది. విషాదం అంటే ఏదైనా ప్రమాదం జరిగితేనే కాదు.. ఒక ఇంట్లో ఇద్దరు అన్నదమ్ముల మధ్య డ్రగ్స్ వివాదం చిచ్చు పెట్టింది. చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక ప్రైవేట్ కాలనీలో నివాసం ఉంటున్నాడు రూపారాం అనే సోదరుడు. ఇతడు స్థానికంగా హార్డ్వేర్ షాపులో పనిచేస్తున్నాడు. తన సోదరుడు కృష్ణారాం రాజస్థాన్లో పని చేస్తున్నాడు. తన సొంత ఊరు రాజస్థాన్ అయినప్పటికీ వృత్తిరీత్యా హైదరాబాద్కు వచ్చి రూపా రాం స్థిరపడ్డాడు.రాజస్థాన్ నుండి వైజాగ్ కు వెళుతున్నాను అంటూ కృష్ణ రామ్ తన సోదరుడు రూప రామ్ కు చెప్పాడు. అయితే మార్గమధ్యలో హైదరాబాదులో తనకు పని ఉందని కుదిరితే తన రూమ్ కి వస్తానని చెప్పాడు. దీంతో సోదరుడి రాక సందర్భంగా రూపారం సంతోషంగా ఉన్నాడు. అయితే ఇదే తరుణంలో గురువారం సాయంత్రం అనుకున్నట్టే కృష్ణారా మ్ తన సోదరుడు ఇంటికి బ్యాగుతో వచ్చాడు. అయితే సోదరుడు వచ్చినప్పటినుండి అతని కదలికలు అనుమానాస్పదంగా ఉండటంతో రూపా రాం తన సోదరుడు బ్యాగ్ తెరిచి చూశాడు. బ్యాగు తెరిచిన రూపా రాం ఒకసారిగా అవాక్కయ్యాడు. బ్యాగ్ లో ఉన్న వస్తువులు చూసి కంగుతున్నాడు. అచ్చం మత్తు పదార్థాలు లాగా కనిపించడంతో వెంటనే తనకు తెలిసిన పోలీసులకు రూపారం ఫోన్ చేశాడు. తన సోదరుడు కొన్ని మత్తు పదార్థాలతో రాజస్థాన్ నుండి హైదరాబాద్ కు వచ్చాడని నార్కోటిక్ పోలీసులకు సమాచారం అందించాడు. నార్కోటిక్ పోలీసులు రంగ ప్రవేశం చేసి తన సోదరుడు కృష్ణారాము ను అదుపులోకి తీసుకున్నారు. తమదైన స్టైల్ లో విచారించగా అసలు నిజాన్ని ఒప్పుకున్నాడు.రాజస్థాన్ నుండి హైదరాబాద్ కు ఎండిఎంఏ డ్రగ్ ప్యాకెట్లు తీసుకొచ్చినట్లు ఒప్పుకున్నాడు. హైదరాబాదులో ఉన్న పలువురు డ్రగ్ కస్టమర్లకు ఈ మత్తు పదార్థాలను సప్లై చేసేందుకే తాను రాజస్థాన్ నుండి వీటిని తీసుకొచ్చినట్లు పోలీసుల ముందు అంగీకరించాడు.

# సినిమా



## ఓటీటీలోకి తెలుగు సైకో థ్రిల్లర్ మూవీ..



పలాస 1978 సినిమాతో హీరోగా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు రక్షిత్ అట్లూరి. ఈ సినిమాలో అతని నటనకు విమర్శకుల ప్రశంసలు కూడా లభించాయి. పలాస తర్వాత నరకాసుర వంటి డిఫరెంట్ మూవీలో నటించాడు రక్షిత్. ఈ సినిమా కాన్సెప్ట్ కూడా బాగుందని ప్రశంసలు వచ్చాయి. వీటి తర్వాత 'ఆపరేషన్ రావణ్' అంటూ మరో సినిమాతో మన ముందుకు వచ్చాడీ ట్యాలెంటెడ్ హీరో. హీరో రక్షిత్ తండ్రి వెంకట్ సత్య స్వయంగా ఈ ఇంటెన్స్ సైకో థ్రిల్లర్ సినిమాకు దర్శకత్వం వహించడం విశేషం. ఈ ఏడాది జూలై 26న తెలుగు తో పాటు తమిళ భాషల్లోనూ ఒకేసారి రిలీజైన ఆపరేషన్ రావణ్ యావరేజ్ గా నిలిచింది. సైకో థ్రిల్లింగ్ కాన్సెప్ట్ ఆకట్టుకున్నా పెద్దగా ట్విస్టులు లేకపోవడం ఈ సినిమాకు మైనస్ గా మారింది. దీంతో ఆపరేషన్ రావణ్ ఓ మోస్తరు కలెక్షన్లకే పరిమితమైంది. థియేటర్లలో మిక్స్ డ్ రెస్పాన్స్ తెచ్చుకున్న ఆపరేషన్ రావణ్ ఇప్పుడు ఓటీటీలోకి వస్తోంది. ప్రముఖ తెలుగు ఓటీటీ సంస్థ ఆహా ఆపరేషన్ రావణ్ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను సొంతం చేసుకుంది. తాజాగా ఈ మూవీ స్ట్రీమింగ్ పై ఒక అప్డేట్ వచ్చింది. శనివారం (నవంబర్ 2) నుంచి ఈ సినిమాను ఓటీటీలోకి తీసుకొస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. అంటే ఇవాళ్టి అర్ధరాత్రి నుంచే ఈ సినిమా స్ట్రీమింగ్ కు రానుందన్న మాట. ఈ మేరకు ఆపరేషణ్ రావణ్ ఓటీటీ ట్రైలర్ ను కూడా రిలీజ్ చేసింది. ధ్యాన్ అట్లూరి నిర్మాతగా వ్యవహరించిన ఆపరేషన్ రావణ్ మూవీలో సంగీర్తన విపిన్ కథానాయికగా నటించింది. ఆమని, రఘు కుంచే, రాధికా శరత్‌కుమార్, చరణ్ రాజ్, కాంచి, రాకెట్ రాఘవ, కెఎ పాల్ రాము, విద్యా సాగర్ తదితర సీనియర్ నటీనటులు కీలక పాత్రల్లో మెరిశారు. ఆపరేషన్ రావణ్ సినిమాకు శరవణ వాసుదేవన్ మ్యూజిక్ అందించాడు.నాని చమిడిశెట్టి సినిమాటోగ్రాఫర్ గా వ్యవహరించారు. . మరి థియేటర్లలో ఆపరేషన్ రావణ్ సినిమాను మిస్ అయ్యారా? అయితే మరికొన్ని గంటలు ఆగండి. ఎంచెక్కా ఓటీటీలో చూసి ఎంజాయ్ చేయండి. సస్పెన్స్, క్రైమ్ థ్రిల్లర్ సినిమాలు ఇష్టపడే వారికి ఇది ఒక మంచి ఛాయిస్.

# ఈ 5 తెల్లటి పదార్థాలు విషంతో సమానం.



ప్రస్తుత కాలంలో ఎన్నో అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి.. అందుకే.. ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం.. అయితే, మీ ఆరోగ్యంలో ఆటంకాలు ఏర్పడటానికి అతి పెద్ద కారణం ఆహారం%ౌ% అటువంటి పరిస్థితిలో మీరు ఆరోగ్యంగా ఉండాలనుకుంటే వెంటనే మీ ఆహారం నుంచి ఈ తెల్లని ఆహార పదార్థాలను దూరం చేయాలని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. ఉరుకులు పరుగుల నేటి కాలంలో.. చాలామంది పేలవమైన జీవనశైలి, అనారోగ్యకరమైన ఆహారం తింటూ ఆరోగ్యాన్ని చెడగొట్టుకుంటున్నారని వైద్య నిపుణులు చెబుతున్నారు. విలాసవంతమైన జీవితానికి అలవాటుపడినా.. ఆహారం విషయంలో మాత్రం రాజీ పడకుడదంటున్నారు. అటువంటి పరిస్థితిలో, మీరు ఏదైనా తినడానికి ముందు ఆరోగ్యంపై దాని ప్రభావాల గురించి ఆలోచించకపోతే మీరు ఇబ్బందుల్లో పడే అవకాశం ఉందంటున్నారు.ఆరోగ్యాన్ని కాపాడుకోవాలనుకుంటే ఈ తెల్లని ఆహార పదార్థాలను దూరంగా ఉంచాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇవి రుచికరంగా ఉండవచ్చు.. కానీ ఆరోగ్యానికి విషం కంటే తక్కువ కాదంటున్నారు. ఈ 5 వైట్ ఫుడ్స్ ను దూరం చేస్తే సగానిపైగా సమస్యలు దూరమవుతాయని.. ఆరోగ్యం కూడా మీ చేతుల్లోనే ఉంటుందని చెబుతున్నారు. అటువంటి 5 వైట్ ఫుడ్స్ గురించి ఇప్పుడు తెలుసుకోండి..

తెల్ల చక్కెర: శరీరంలో మంట, కేలరీలు, లిపిడ్లు, చక్కెర స్థాయిని పెంచడానికి తెల్ల చక్కెర బాధ్యత వహిస్తుంది. దీన్ని అధికంగా తీసుకోవడం వల్ల మధుమేహం నుంచి గుండె జబ్బుల వరకు అనేక ప్రాణాంతక వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది.తెల్ల రొట్టె: వైట్ బ్రెడ్ ఆరోగ్యానికి సురక్షితం కాదు. ఇందులో ఫైబర్ లేదు, ఇది జీర్ణక్రియకు హాని కలిగిస్తుంది. అంతే కాకుండా దీన్ని తినడం వల్ల షుగర్ కూడా పెరుగుతుంది.

తెల్ల బియ్యం: తెల్ల బియ్యం, ముఖ్యంగా పాలిష్ చేయడం వల్ల చాలా పోషకాలు కోల్పోతాయి. ఇందులో అత్యధిక కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఇది ఊబకాయం, గుండె జబ్బులు, మధుమేహం ప్రమాదాన్ని పెంచుతుంది.

తెల్ల ఉప్పు: అధిక మోతాదులో తెల్ల ఉప్పు తీసుకోవడం వల్ల అధిక రక్తపోటు, గుండె జబ్బులు వస్తాయి. బదులుగా, సముద్రపు ఉప్పు లేదా పింక్ ఉప్పును ఉపయోగించండి.. ఇవి మరింత సహజమైనవి.. తెలుపు వెన్న: వైట్ బటర్ వంటి ప్రాసెస్ చేయబడిన కొవ్వులు గుండెకు హానికరం. బదులుగా ఆలివ్ నూనె లేదా కొబ్బరి నూనె ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలని వైద్య నిపుణులు చెబుతున్నారు.


# రూ.30,000 లోపు అద్భుతమైన ల్యాప్‌టాప్‌లు..



ల్యాప్‌టాప్ అనేది పాఠశాల, కళాశాల విద్యార్థులకు, కార్యాలయ ఉద్యోగులకు అవసరంగా మారిపోయింది. మీరు కూడా ఇంట్లో లేదా కార్యాలయంలో ప్రాథమిక పని కోసం ల్యాప్‌టాప్ కొనుగోలు చేయాలనుకుంటే, బడ్జెట్ రూ.30 వేల కంటే తక్కువ ఉంటే ఈ ల్యాప్‌టాప్ ఉపయోగకరంంగా ఉంటుంది. ఆన్‌లైన్ ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లు అమెజాన్-ఫ్లిప్‌కార్ట్‌లో గొప్ప ఆఫర్‌లు అందుబాటులో ఉన్నాయి.ఈ ల్యాప్‌టాప్ 15.6 అంగుళాల డిస్‌ప్లేతో వస్తుంది. అలాగే మీరు ఇందులో సిల్వర్ కలర్ ఆప్షన్‌ను పొందవచ్చు. ఈ ల్యాప్‌టాప్ అసలు ధర రూ.36,999 అయినప్పటికీ, మీరు దీన్ని 59 శాతం తగ్గింపుతో రూ. 14,990కి కొనుగోలు చేయవచ్చు. ఇది కాకుండా, మీరు దీన్ని మరింత చౌకగా కొనుగోలు చేయాలనుకుంటే, మీరు ఎంచుకున్న క్రెడిట్ కార్డ్‌పై రూ. 2000 వరకు తగ్గింపు పొందవచ్చు.మీరు చాలా తక్కువ ధరలో 15.6 అంగుళాల డిస్‌ప్లేతో స్లిమ్ ల్యాప్‌టాప్‌ని పొందవచ్చు. ఈ ల్యాప్‌టాప్ అసలు ధర రూ. 42,990 అయినప్పటికీ, మీరు దీన్ని 44 శాతం తగ్గింపుతో కేవలం రూ. 23,990కే కొనుగోలు చేయవచ్చు. మీరు ఈ %ూంబం% ల్యాప్‌టాప్‌లో అనేక ఫీచర్లు ఉన్నాయి.34 శాతం తగ్గింపుతో వచ్చే ల్యాప్‌టాప్ రూ.24,990కి అందుబాటులో ఉంది. ఇది కాకుండా మీరు ఎంచుకున్న క్రెడిట్ కార్డ్‌ల ద్వారా చెల్లింపుపై రూ. 2,000 వరకు తగ్గింపును పొందవచ్చు. మీరు ఈ ల్యాప్‌టాప్‌నిప్లాట్‌ఫారమ్‌ల నుండి కొనుగోలు చేయవచ్చు. మీరు లో 7 రోజుల రీప్లేస్‌మెంట్ ఆప్షన్ కూడా ఉంటుంది.

డెల్ ఇన్‌స్పిరాన్ 3535: %ణవశ్రీశ్రీ% ల్యాప్‌టాప్ అసలు ధర రూ. 38,747 అయితే మీరు దానిని కేవలం రూ. 29,990కే డిస్కౌంట్‌తో పొందుతున్నారు. బ్యాంక్ ఆఫర్‌లు, ఎక్స్ఛేంజ్ ఆఫర్‌ల ప్రయోజనాన్ని పొందడం ద్వారా మీరు ఈ ల్యాప్‌టాప్‌ను చౌక ధరలో పొందవచ్చు. ఈ ల్యాప్‌టాప్‌లు కాకుండా, మీరు తక్కువ ధరలకు కొనుగోలు చేయగల ఇతర ఎంపికలను పొందవచ్చు. మీరు సేల్స్ మొదలైన వాటిలో గొప్ప డీల్‌లను పొందవచ్చు.

# లేని రన్ కోసం పోయి.




భారత్-న్యూజిలాండ్ మధ్య ముంబైలోని వాంఖడే స్టేడియంలో సిరీస్‌లో మూడో టెస్టు మ్యాచ్ జరుగుతోంది. 3 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో మూడో, చివరి టెస్ట్ మ్యాచ్‌లో, టీమిండియా దిగ్గజ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ రనౌట్ కావడం మొదటి రోజు ఆటలో అతిపెద్ద హెడ్‌లైన్‌గా మారింది. కింగ్ కోహ్లీ చాలా బ్యాడ్ కాల్ చేసి, తన స్వంత తప్పిదం కారణంగా రన్ అవుట్ రూపంలో వికెట్ కోల్పోయాడు.ముంబై వేదికగా శుక్రవారం ప్రారంభమైన తొలి టెస్టు మ్యాచ్‌లో టీమిండియా బౌలర్ల మెరుపులు మెరిపించడంతో.. ఆట ముగిసే సమయానికి భారత్ ఇన్నింగ్స్ తడబడింది. తొలి రోజు టీమిండియా స్పిన్నర్లు అద్భుతంగా బౌలింగ్ చేసి న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌ను 235 పరుగుల వద్ద కట్టడి చేశారు. ఆ తర్వాత రోహిత్ శర్మ వికెట్ కోల్పోయిన భారత్ చాలా మంచి బ్యాటింగ్‌తో తన స్థానాన్ని మెరుగుపరుచుకుంది. అయితే, రోజు ఆట ముగియడానికి కొన్ని ఓవర్లు మాత్రమే మిగిలి ఉండగానే విరాట్ కోహ్లీ రూపంలో పెద్ద షాక్ తగిలింది.విరాట్ కోహ్లీ తన సొంత తప్పిదం కారణంగా వికెట్ కోల్పోయాడు. భారత జట్టు స్కోరు 78 పరుగుల వద్ద 3 వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత విరాట్ కోహ్లీ ఆడేందుకు వచ్చాడు. కోహ్లీ వచ్చిన వెంటనే అద్భుతమైన ఫోర్ కొట్టి తన ఉద్దేశాన్ని చాటుకున్నాడు. రోజు దాదాపు చివరి ఓవర్ జరుగుతోంది. ఇన్నింగ్స్ 19వ ఓవర్ బౌల్ అవుతోంది. న్యూజిలాండ్ తరపున రచిన్ రవీంద్ర బౌలింగ్ చేస్తున్నాడు. ఈ ఓవర్‌లోని మూడో బంతిని మిడ్ ఆన్ వైపు ఆడిన విరాట్ వేగంగా పరుగులు సాధించాడు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..